www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 186 | గురువారం, మార్చి 28 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి

**- కాంగ్రెస్ కమిటీలో ఎంపి స్థానాలపై తుది నిర్ణయం**
**- 8స్థానాలపై చర్చించనున్న నేతలు**



**న్యూఢిల్లీ,మార్చి27క్విక్ టుడే :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న లోక్‌సభ స్థానాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ఏఐసీసీ ప్రకటించింది. 8 స్థానాలు ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్‌పై సమావేశంలో చర్చించి సీఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. 8 స్థానాల్లో 6 స్థానాలపై ఒక అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. మూడు స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం , భువనగిరి, నిజామాబాద్ స్థానాలపై కాంగ్రెస్ నేతలు కుస్తీ పడుతున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాజేంద్ర ప్రసాద్‌లు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి టికెట్ కోసం చామల కిరణ్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గుత్తా అమిత్, కోమటి రెడ్డి ఫ్యామిలీ ప్రయత్నాలు చేస్తోంది. నిజామబాద్ టికెట్ బరిలో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిత రెడ్డి ఉన్నారు. రాత్రికి అన్ని స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే హస్తం శ్రేణులు ఉండనున్నాయి. పార్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు చేస్తూ రేవంత్ దిశానిర్దేశం చేస్తున్నారు.

## హైదరాబాద్ సన్‌రైజర్స్ ఐపీఎల్ హిస్టరీ

**- 17 ఏళ్ల చరిత్రలో 277 పరుగుల అత్యధిక స్కోరు**
**- 31 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విక్టరీ**



**హైదరాబాద్, క్విక్ టుడే :** ఐపీఎల్ చరిత్రలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రికార్డు సృష్టించింది. ముంబై ఇండియన్స్‌పై 31 పరుగుల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. గత సీజన్‌తోపాటు ఈ సీజన్‌లోనూ తొలి లీగ్ మ్యాచ్ ఓడిపోవడంతో క్రికెట్ అభిమానులు ఒకింత నిరాశతోనే ఉన్నారు. కానీ పాట్ కమిన్స్ కెప్టెన్సీగా రావడంతో ఈసారి ఆటలో మార్పు వచ్చిందనే అభిప్రాయాన్ని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు 17 సీజన్‌లు ఆడిన ఐపీఎల్ హిస్టరీలో ఏ మ్యాచ్‌లోనూ చేయని స్కోరు 277 పరుగులు మిగతా 3లో...

## లిక్కర్ కేసులో నిజాలు కేజ్రీవాల్ వెల్లడిస్తారు

**- భార్య సునీతా కేజ్రీవాల్ వెల్లడి**



**న్యూఢిల్లీ,మార్చి27క్విక్ టుడే :** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హై కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసులో నిజాలను బయటపెడతారని ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్ తెలిపారు. లిక్కర్ కేసులో డబ్బు ఎక్కడుందో కోర్టులో వెల్లడిస్తారని.. ఆధారాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. బుధవారం కేజ్రీవాల్ ను కలిసిన తర్వాత ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునితా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కు సంబంధం లేదని.. ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో ఈడీ అధికారులు 250కిపైగా దాడులు చేశారన్నారు. డబ్బు కోసం సోదాలు చేశారని.. కాని, వారికి ఏం కనిపెట్టలేకపోయారని చెప్పారు. మార్చి 28, గురువారం కోర్టులో కేజ్రీవాల్ అన్ని విషయాలను వెల్లడిస్తారని అన్నారు. లిక్కర్ కేసులో దేశ ప్రజలకు కేజ్రీవాల్ నిజాలను చెబుతారని తెలిపారు. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్.. ఢిల్లీలో నీళ్ల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి లేఖ రాశారని.. అందుకు కేజ్రీవాల్ పై కేంద్ర సర్కార్ కేసు నమోదు చేసిందన్నారు. ఢిల్లీని నాశనం చేయాలనుకుంటున్నారా?.. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుంటున్నారా? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. కేజ్రీవాల్ జైలులో ఉన్నా.. ఆయన ఆత్మ ప్రజల్లో ఉందని సునీతా కేజ్రీవాల్ చెప్పారు. కాగా, ఈనెల 21 ఈడీ అధికారులు కేజ్రీవాల్ ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏడు రోజుల ఈడీ కస్టడీలో ఉన్నారు కేజ్రీవాల్. ఈరోజుతో కస్టడీ ముగియడంతో గురువారం ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు ఈడీ అధికారులు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కుంభకోణం

**- హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్**
**- తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి**

**హైదరాబాద్,మార్చి27క్విక్ టుడే :** తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు కాజేసిండనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్‌ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది.

## తెలంగాణలో మండుటెండలు

**హైదరాబాద్,మార్చి27క్విక్ టుడే :** తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు



వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు.
బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఎన్నికల బరిలోకి సానియా మిర్జా..?



**హైదరాబాద్,మార్చి27క్విక్ టుడే :** సార్వత్రిక ఎన్నికల వేడి తెలంగాణకు బాగానే తాకింది. టికెట్ల ఎంపికలో పార్టీ నేతలు జాగ్రత్తగా వ్యవహరి స్తున్నారు. తాజాగా కాంగ్రెస్ తరపున సాని యా మీర్జా హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగను న్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ భేటీ అయ్యింది. ముఖ్యంగా తెలంగాణలోని అభ్యర్థులపై ప్రముఖంగా ఫోకస్ చేశారు. టికెట్ రేసులో ఇద్దరు ముగ్గురు నేతలు ఉండడం తో సర్వేలను దగ్గర పెట్టి ఎంపిక చేస్తున్నారు నేతలు. తాజాగా అందుకున్న సమాచారం.

## పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



**న్యూఢిల్లీ,మార్చి27 క్విక్ టుడే :** దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలను హెచ్చరిస్తూ లిస్టు విడుదల చేసింది. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పలు రాష్ట్రాల్లో భారీ వర్షంతో పాటు ఉరుములతో కూడిన హెచ్చరికలు జారీ చేసింది. మార్చి 29, 30 తేదీల్లో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, జమ్మూకాశ్మీర్, లడఖ్, గిల్గిత్-బాల్టిస్తాన్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఇక నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, సబ్‌బ్యాక్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, జార?ండ్, ఒడిశా, పంజాబ్, హర్యానా, చండీగఢ్, యూపీ, రాజస్థాన్‌లో మార్చి 27-31 తేదీల్లో వర్షాలు

## దమ్ముంటే మల్కాజిగిరిలో పోటీ చేయ్

**రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ సవాల్**



**హైదరాబాద్,మార్చి27క్విక్ టుడే :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. దమ్ముంటే రాజీనామా చేసి.. ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. కేసీఆర్ శకం ముగిసింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలవరు అని రేవంత్ రెడ్డి అన్నారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు అని నాకు రేవంత్ సవాల్ విసిరారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**మేడ్చల్ మల్కాజిగిరి డీఎంహెచ్‌వో డాక్టర్ టి. రఘునాథస్వామి**

**ఉప్పల్, చిలుకానగర్‌లోని ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీ**






**మేడ్చల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్సి చేసిన ఫార్సుల ఆధారంగా, బుధవారం మేడ్చ ల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ టి. రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్. నారాయణరావు వారి బృందం తో కలసి నమోదుకాని పాలీ క్లినిక్‌లు, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఉప్పల్లోని శ్రీ మణికంఠ హెల్త్ కేర్ అండ్ పాలీ క్లినిక్, చిలుకానగర్‌లోని శ్రీ రాజు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లలో తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా క్లినీలల్లో దొరికిన వైద్య పరికరాల ఆధారంగా (సర్జికల్ కుట్టు సూదులు, సర్జికల్ కత్తెరలు, అన్ని పరిమాణాల మెడికల్ కట్టింగ్ షియర్స్, ప్రొసీడ్యూరల్ మెటీరియల్స్, ఎపిడ్యూరల్ స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లు, బి-ట్రైప్ (10 లీటర్లు) ఆక్సిజన్ సిలిండర్, సర్జికల్ పిన్స్ డిస్టాప్లర్ వంటివి) ఆధారంగా ఇది రుజువైంది. యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడు తూ ఆసుపత్రిని నడుపుతోంది, ఇది ప్రజలకు మరియు ముఖ్య ంగా అమాయక ప్రజలకు నష్టం కలిగిస్తుంది అని తెలిపారు, ఈ క్లినిక్‌లు చట్టవిరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులచే నమోదు లేకుండా చిన్న శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాయి, అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని కూడా గమనించారు, దీంతో డీఎంహెచ్ఓ, బృందం పోలీసు, రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ప్రజారోగ్యానికి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పై క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఆసుపత్రిగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే సరిఅయిన దస్తావేజులు లేని M/s మహాలక్ష్మి క్లినిక్, చిలకనగర్ క్లినిక్ తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్స్ రెగ్యులేషన్) యాక్ట్ 2010 (కేంద్ర చట్టం No 23 of 2010) రూల్స్ 2022 నోటీసు జారీ చేయబడింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌందర్య లత, వైద్యాధికారి, పీహెచ్‌సీ ఉప్పల్, అంజన్న డెమో , శ్రీ బి ప్రకాష్, శ్రీ పి శ్రీనివాస్ తనిఖీలో పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలో తప్పదోవ పట్టిస్తున్నారు

**- అధికార పార్టీ నేతల మన్ననలు పొందెందుకు తలవంపులు తెచ్చుకుంటున్న పోలీసులు**

**- తప్పుడు పత్రికా ప్రకటనలు చేస్తూ పాత్రికేయులను సైతం తప్పదోవ పట్టిస్తున్నారు**

**- పోలీసులు ఇస్తున్న తప్పుడు పత్రికా ప్రకటనలపై పీవోడబ్లూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని ధ్వజం**



**క్విక్ టుడే మార్చి 27(చెన్నూరు) :** చెన్నూరు పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు అందిస్తూ పాత్రికేయులను పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది ఐదు రోజుల క్రితం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేయగా ఎనిమిది మంది మహిళలపై కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ఎదుట 5లక్షల పూచికత్తుతో బైండొవర్ చేసినట్లు సిఐ రవీందర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేసినందుకు కేసు నమోదు చేసినప్పటికీ వారిని తహసీల్దార్ ఎదుట బైండొవర్ చేయలేదని నిరసనలో పాల్గొన్న బాధిత మహిళ పీవోడబ్లూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని పేర్కొనగా తప్పుడు పత్రికా ప్రకటనల ఉదంతం వెలుగులోకి వచ్చింది త్రాగునీటి వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తే త్రాగునీటి సమస్య తీర్చకపోగా ఎమ్మెల్యే తమపై అక్రమ కేసులు నమోదు చేయించి బోగస్ బైండొవర్ పత్రికా ప్రకటనలు విడుదల చేసారని ఆమె ఆరోపించారు స్థానిక సిఐ అధికార పార్టీకి కొమ్ము కాస్తూ అమాయక ప్రజలను అక్రమ కేసులు బణాయిస్తూ వారి ఉసురు తీస్తున్నాడని ఆమె ఆరోపించారు ఇప్పుయికైనా పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు ఇవ్వడం మాని అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందెందుకు అమాయకులపై తప్పుడు కేసులు బణాయిస్తూ తలవంపులు తెచ్చుకోవద్దని పోలీసులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్ చెన్నూరు డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్ పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ జయంతి కరపత్రాలను ఆవిష్కరణ

**మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ డెవలప్మెంట్ తెలంగాణ చైర్మన్ పొదెం వీరయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్లిక్ టుడే న్యూస్ :** భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య క్యాంప్ ఆఫీస్ లో మహాత్మ పూలే అంబేద్కర్ జయంతుల కరపత్రాలను సంఘ రాష్ట్ర బాధ్యులు దామల సత్యనారాయణ జిల్లా బాధ్యులు అల్లాడి పాల్ రాజ్ లతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈ దేశంలో మహాత్మ జ్యోతిబాపూలే బాబాసాహెబ్ అంబేద్కర్ లా జయంతులను నిర్వహించడం చాలా ఆనందదాయకమని వారి కృషి వల్లే మనం సమాజంలో గౌరవించబడుతున్నామని వారు తెలిపినారు. ప్రతి ఒక్కరు కూడా పూలే,అంబేద్కర్ లా ఆశయాలను నెరవేర్చే దిశగా పయనించాలని వారు అందర్నీ కోరినారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా పూలే అంబేద్కర్ల జయంతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. భద్రాచలంలో సరోజినీ వృద్ధాశ్రమంలో ఏప్రిల్ 14న అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భద్రాచలం బాధ్యులు అల్లాడి పాల్ రాజ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో బసవరాజు టౌన్ ఎస్సీ సెల్ నాయకులు రెడ్డి, కాపుల శ్రీను,మరియు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :** వేసవికాలంలో ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈ ఈ , డి ఈ లు, పబ్లిక్ హెల్త్ డి ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీలు, స్పెషల్ ఆఫీసర్లతో తాగునీరు, పనుల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి ఎద్దటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలన్నారు.



గ్రామంలో గల నీటి వసతులు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్, మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. బోర్లు, హ్యాండ్, పంపులు మోటార్లు, పైపుల లీకేజీల కు అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చెయ్యాలి.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# నంది మేడారం రిజర్వాయర్ సందర్శించిన ప్రభుత్వ విప్





**ధర్మారం, క్విక్ టుడే న్యూస్ :** ధర్మారం మండలంలోని నంది మేడారం రిజర్వాయర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు, రైతులతో కలిసి రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు పంపు హౌస్, మోటార్లు పాడైన విషయాన్ని కూడా చెప్పకుండా, వాటికి మరమ్మత్తులు చేయకుండా, రైతులను ప్రలోభ పెట్టారని అన్నారు.మనకు తలాపున గోదావరి ఉన్న రైతాంగానికి నీరు అందించే ప్రయత్నం చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రిజర్వాయర్ సిబ్బంది అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ప్రమాదాలకు బాటలు వేస్తున్న రైస్ మిల్



**క్విక్ టుడే మార్చి 27(చెన్నూరు)**

చెన్నూరు మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఓ రైస్ మిల్ ప్రమాదాలకు బాటలు వేస్తుంది రోడ్డుకు అనుకొనే నిర్వహిస్తున్న రైస్ మిల్ పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మిల్లు నుండి వెలువడే ఉనక రోడ్డుపై వెళ్తున్న వాహనదారుల కళ్ళలో పడుతుండగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రైస్ మిల్ నుండి వెలువడుతున్న ఉనక వాహనదారుల కళ్ళలో పడడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నట్లు సంబంధిత అధికారులకు స్థానికులు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు రోడ్డుకు నిర్ణీత దూరంలో రైస్ మిల్లును ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ అట్టి నిబంధనను తుంగలో తొక్కి కొంత రోడ్డు స్థలాన్ని ఆక్రమించి రైస్ మిల్లు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రావస్థను వీడి నిర్లక్ష్యంగా నిర్వహించే రైస్ మిల్లుపై చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే సమక్షంలో సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ లో చేరిక



**మోత్కూర్, క్విక్ టుడే :** స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు గారి సమక్షంలో సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని ధర్మయ్య,బుశిపాక నర్సింహా, సుదాగని పాండు, గోపాల్,రామనర్సయ్య,సోమేశ్,శేఖర్, భూపాల్,నవీన్, శ్రీశైలం,బాషా,కాశి, నరేష్,సలీమ్, వంశీ,రాజు,పృద్వి తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి

**కొత్తగూడెం,మార్చి27:** జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువ అయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

# ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడిని తానే

## దుబ్బాక ఎన్నికల్లో మా ఫోన్లు ట్యాప్ చేశారు
## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
## డిజిపికి ఫిర్యాదు చేసిన బిజెపి నేత రఘునందన్ రావు

**హైదరాబాద్,మార్చి27:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి బాధితుడిని తానేనని,. కేసీఆర్ ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేయలేదని బిజెపి మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక ఎన్నికల్లో నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారు..వారిపై చర్యలు తీసుకోవాలని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు డీజీపికి ఫిర్యాదు చేశారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అరెస్ట్ అయిన డిఎస్పీ చెప్పారని మీడియాలో వచ్చింది.. అప్పుడే నేను డీజీపికి ఫిర్యాదు చేశానని రఘునందన్ రావు అన్నారు. నేను అనుమానించినట్లుగానే నా ఫోన్, నా కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ చేశారని రుజువైంది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా కేసీఆర్, రెండో ముద్దాయిగా హరీష్ రావు, మూడో ముద్దాయిగా అప్పటి మెదక్ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చి.. ఇప్పటికైనా నిష్పక్ష పాతంగా విచారణ చేయాలని సీఎంరేవంత్ రెడ్డికి, చీఫ్ జస్టిస్ కు విజ్ఞప్తి చేస్తున్నానని రఘునందన్ రావు అన్నారు. గతంలో బేగంపేట్ కోటి రూపాయలు పట్టుబడ్డ కేసులో ప్రస్తుత ఎమ్మెల్యేలు రాజ్ గోపాల్ రెడ్డి, వివేక్ వెంకట్ స్వామిలు కూడా బాధితులే.. ఆకేసు కూడా ముందుకు పోలేదు. వారు కూడా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు రఘునందన్ రావు. అప్పటి డీజపీ, ట్యాపింగ్ పరికరం కొన్న డీఎస్పీ , పీఏ, కేసీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు లను విచారణ చేసి బాధ్యుతలను అరెస్ట్ చేస్తారని నమ్ముతున్నా అని రఘునందన్ రావు అన్నారు. కోర్టు న్యాయమూర్తుల ఫోన్లను కూడా విన్నారని చంద్రబాబు కూడా చెప్పారు.. సీజేఐకి ఫిర్యాదు చేయాలని న్యాయమూర్తులను కోరుతున్నానని అన్నారు రఘునందన్ రావు. కర్ణాటక, ఆంధ్రలోని రాజకీయ నాయకులను ట్యాపింగ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెదిరించి రెండు కోట్ల నగదును తెచ్చారని.. 13 కోట్లు విలువైన బాండ్స్ ను కొనిపించారని రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై పోలీసులు వెంటనే విచారణ చేయాలని రఘునందన్ రావు కోరారు.

# హైదరాబాద్‌లో ఏపి ఆఫీసలుకు ముగిసిన గడువు

## పదేళ్లు పూర్తవుతున్నందున కొనసాగింపు కదురకపోవచ్చు
## కొనసాగుతున్న ఏపీ ఆఫీసులు ఖాళీ చేయాల్సిందే

**హైదరాబాద్,మార్చి27:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై జూన్ 2వ తేదీతో పదేళ్లు పూర్తవుతుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే పరిమితమవుతుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఇక్కడ కొనసాగుతున్న ఆఫీసులు, గెస్ట్ హౌస్ లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. లేదంటే కిరాయిలు కట్టాల్సిందే. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, సమైక్య ఏపీ విభజన జరిగిన 10 ఏళ్ల తర్వాత, అవశేష రాష్ట్రం ఏపీ తన ఆధీనంలో ఉన్న భవనాలను, హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌ను కూడా ఖాళీ చేసి తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలి. అంటే జూన్ 2 లోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అయితే ఖాళీ చేయడమా..? లేకుండా కిరాయిలు కట్టడమా అనే నిర్ణయాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. గడువు ముగిసే నాటికి ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరదు. జూన్ 4వ తేదీన అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. దీంతో ఏం జరుగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం లేక్ వ్యూ అతిథి గృహం, లక్డీకాపూల్ లోని సీఐడీ ఆఫీసు, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ భవనం ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఖాళీ చేయడానికి మరో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ఆంధప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ సర్కారును అభ్యర్థించింది. దీనిని తెలంగాణ సర్కారు తిరస్కరించినట్టు సమాచారం. అయితే అ÷-దదె ప్రాతిపదికన ఏడాది పాటు వినియోగించుకునేందుకు అవకాశం ఇస్తుందని తెలుస్తోంది. 2016లో అప్పగి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. పలు విభాగాలను, శాఖల కార్యాలయాలను అక్కడికి మార్చారు. ఏడాది పాటు ఈ తరలింపు పక్రియ కొనసాగింది. 2019లో ఏపీ ప్రభుత్వం కొన్ని భవనాలను తెలంగాణ సర్కారుకు అప్పగించింది. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఉన్న నరసింహన్ ఈ భవనాలను ఆస్తిపన్ను నుంచి మినహాయిం చాలని తెలంగాణ సర్కారుకు సూచించారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సీఐడీ ఆఫీసు, హెర్మిటేజ్ భవనాలను అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంటుందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అంగీకరిచింది. ప్రస్తుతం గడువు ముగిసినందున ఈ మూడు భవనాలను ఏపీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా.. లేక అద్దె చెల్లిస్తుందా..? అనేది ఆసక్తికరంగా మారింది.

# 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో 5కె రన్

**ఎల్లారెడ్డి,మార్చి27:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. ఎల్లారెడ్డి ఆర్డీవో, జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గ అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారి మన్నే ప్రభాకర్ పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, ఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# సహకార సంఘం ద్వారా రైతులకు సేవలు

**మహబూబ్‌నగర్,మార్చి27:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, విండో ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. బుధవారం పాన్‌గల్ పీఏసీఎస్ మహాజన సర్వ సభ సమావేశం సీఈవో భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడానికి సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సహకారంతో రైతుల అభ్యున్నతికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారిస్తామన్నారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ కుర్వ బాలయ్య, జడ్పీ కోఆప్షన్ మునిరొద్దీన్, మండల కోఆప్షన్ అలీమ్, డైరెక్టర్ లు ప్రసాద్ గౌడ్, జైపాల్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో ఆధ్యాత్మిక కేంద్రంగా తెలంగాణ

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**సిద్దిపేట,మార్చి27:** కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ శ్రీ వేణుగోపాల స్వామి వారి తిరు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరంపల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా కేసీఆర్ దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడ్డారన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియూ ఆధ్వర్యంలో నేతన్నల నిరసనలు

**రాజన్న సిరిసిల్ల,మార్చి27:** కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై సిరిసిల్ల నేతన్నలు భగ్గుమంటున్నారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడుతున్నారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వాడవాడలా భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడారు. మూడు నెలల నుంచి మరమగ్గాలు బంద్ పెట్టడంతో కార్మికులంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన చెందారు.వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై పలుసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఫలితం లేదని వాపోయారు. పరిశ్రమలో యజమానులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు 290కోట్లు విడుదల చేయక కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. పనిలేక కార్మికులంతా ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన చెందారు. కార్మికుల దయనీయ పరిస్థితి చూసైనా వెంటనే చొరవ తీసుకోవాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు రూ. పదివేల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్పిన్ వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల అధ్యక్షుడు సిరిమ్లలె సత్యం, కుమ్మరి కుంట కిషన్, ఉడుత రవి, నక్క దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్చ,కెటిఆర్ ఆదేశాలతోనే ట్యాపింగ్

## మాజీ ఎంపి, కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ ఆరోపణ

**హైదరాబాద్,మార్చి27:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏ1, ఏ2 ముద్దాయిలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో కానిస్టేబుల్ బదిలీ కావాలన్నా కేటీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే చేసేవారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కి ప్రధాన కారణం వారిద్దరే అని.. వారికీ జైలు శిక్ష పడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని విమర్శించారు. 'తిండి లేకుండా బతకవచ్చు గానీ స్వేచ్ఛ లేకుండా బతకలేం. మానవ హక్కులను కాలారాస్తూ ట్యాపింగ్ చేయడం క్షమించరాని నేరం. భువనగిరి నుంచి నన్ను పోటీ చేయాలని రాజగోపాల్ రెడ్డి కోరారు. నన్ను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని రాజగోపాల్ అంటున్నారు. నాకు పోటీ చేయడం ఇష్టం లేదని చెప్పా. స్వాతంత్ర్యానంతరం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారంతా నక్సలిజం వైపు మళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలో కమ్మ, రెడ్లు రాజ్యమేలారు. తెలంగాణ వచ్చిన తర్వాత రావులు రాజ్యం ఏలారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా జరుగుతోంది' అని మధుయాష్కీ అన్నారు.

ల(మొదటి పేజీ తరువాయి)

# హైదరాబాద్ సన్‌రైజర్స్ ఐపీఎల్ హిస్టరీ

చేసి సన్‌రైజర్స్ విజయాన్ని సాధించింది. బుధవారం ముంబై ఇండియన్స్ తో ఉప్పల్ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో పరుగుల సునామీతో చెలరేగింది సన్ రైజర్స్ ఆటగాళ్లు విధ్వంసం సృష్టించారు. ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా.. సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే నష్టపోయి 277 పరుగులు చేసింది. గతంలో 2013 బెంగళూరు రాయల్ చాలెంజర్స్ అత్యధికంగా 263 పరుగులు చేసింది. మొత్తం 17 సంవత్సరాల ఐపీఎల్ చరిత్రలోనే ఇంత పెద్ద స్కోరు నమోదు కావడం క్రికెట్ అభిమానులు నమ్మలేకపోతున్న నిజం. క్లాసన్ 34 బంతుల్లో 80 పరుగులు (నాటౌట్) చేసి ముంబై ఇండియన్ బౌలర్లను ఊచకోత కోశాడు. సన్ రైజర్స్ కెప్టెన్ మక్రం 28 బంతుల్లో 42 పరుగులు చేయగా.. పవర్ ప్లే లో హేడ్ 24 బంతుల్లో 62 పరుగులు, అభిషేక్ శర్మ 23 బంతుల్లో 64 పరుగులు చేసి మ్యాచ్‌కి మంచి ఆరంభాన్ని ఇచ్చారు. పవర్ ప్లే లోనూ ఐపీఎల్ చరిత్రలో 6 ఓవర్లకు 80 పరుగులు చేసి రికార్డును నమోదు చేశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్లు నష్టపోయి 246 మాత్రమే పరుగులు చేసింది. 31 పరుగుల తేడాతో హైదరాబాద్ సన్‌రైజర్స్ విజయం సాధించింది. ఒక దశలో మ్యాచ్ సన్ రైజర్స్ నుంచి చేజారి పోతుందనిపించింది. తిలక్ వర్మ 64 పరుగులు, టిమ్ డేవిడ్ 42 పరుగులు చేశాడు. తొలిసారిగా ఐపీఎల్ చరిత్రలో 500లకు పైగా పరుగులు చేసిన మ్యాచ్ కావడం గమనార్హం.



## రైతులు బీఆర్ఎస్
# మాటలు నమ్మొద్దు



**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది**
**- కోర్టు ఆదేశించిన బీఆర్ఎస్ పంట నష్టం డబ్బులు ఇవ్వలే**
**- పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది**
**- ఫోన్ ట్యాపింగ్ నిందితులపై చర్యలు తీసుకుంటాం**
**- మంత్రి పొన్నం ప్రభాకర్**
**- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం**

**సిద్దిపేట, మార్చి 27**

రైతులపై రాజకీయాలు చేస్తామంటే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని, రైతులెవరూ కూడా బీఆర్ఎస్ మాటలు నమ్మవద్దని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తుముకుంట నర్సారెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్షపాతం పై రాజకీయం చేస్తుందని, బీఆర్ఎస్ హయంలోనే వర్షాకాలం పూర్తి అయ్యిందన్నారు. ఎమ్మెల్యే హరీశ్ రావు వాస్తవానికి విరుద్ధంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చాక కరువు రాలేదని, అలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతు బంధు అందరికీ ఇస్తామని, గతంలో రైతుబంధు కూడా మార్చి నెల వరకు ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రూ. 7లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, దానితో పాటు రూ. 40వేల కోట్ల బిల్లులు ఆగిపోయాయన్నారు. పంట బీమా పెట్టక పోవడం వల్లనే రైతులకు నష్టం వస్తుందని, గతంలో కోర్టు తీర్పు ఇస్తే కూడా బీఆర్ఎస్ పంట నష్టం డబ్బులు ఇవ్వలేదన్నారు. త్రాగు నీటి కి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని శాఖలతో రివ్యూ చేస్తూ ఆదేశాలు ఇస్తున్నామని, పంట నష్టం పై ప్రస్తుతం ప్రభుత్వం అంచనా వేస్తోందని, రైతులందరికి న్యాయం చేస్తామన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ఆరోపణ లు చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఏడాది కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఓపిక లేకుండా ప్రభుత్వం కూలుతుందని అపశకునాలు పెడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో 17 కు 17 స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోన్ ట్యాపింగ్ చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, అత్తు ఇమామ్, శివప్ప, మహేందర్ రావ్, బొమ్మల యాదగిరి, దేవులపల్లి యాదగిరి, గోపీకృష్ణ, గయాసోద్దీన్, కలీముద్దీన్, శ్రీనివాస్ గౌడ్, రాజు, ముద్దం లక్ష్మీ, అక్బర్, ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికలను విజయవంతంగా
# నిర్వహించడమే లక్ష్యం

**- అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**
**- ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలి**
**- ప్రతి గ్రామంలో వీపీఓ లు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి**
**- విస్తృతంగా తనిఖీలు చేపట్టాలి**
**- గంజాయి, మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి**
**- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. అనురాధ**
**- ఎంపీ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక, భూంపల్లి, మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ల సందర్శన**






**సిద్దిపేట, మార్చి 27**
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే తమ ప్రధాన లక్ష్యమని సిద్దిపేట సీపీ డా. అనురాధ అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక, భూంపల్లి, మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లను బుధవారం సీపీ సందర్శించారు. ఈ సందర్శన పోలీస్ అధికారులు, సిబ్బందికి నిర్వహించవలసిన విధులు విధానాల గురించి అవగాహన కల్పించారు. సిద్దిపేట ఏసీపీ మధు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, భూంపల్లి ఎస్ఐ రవికాంత్, మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్ లను పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, నార్మల్ పోలింగ్ కేంద్రాల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శాంతియుత వాతావరణ ంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. గ్రామంలో ఉన్న పెద్దలు, యువకులతో కలిసి వీపీఓ లు వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా సమాచారం ఉంటే వాట్సప్ గ్రూపులలో పంపించాలని సూచించారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచుకోవాలన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సంబంధిత వీపీఓ ప్రత్యేక ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్ర వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమా వళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎంసీసీ వాయిలేషన్ కేసులు నమోదు చేయాలన్నారు.
పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీ లించాలన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటననూ వీడి యోగ్రఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారం పై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.




## రేపే సిద్దిపేట లో ఎంపీ ఎన్నికల సన్నాహక
# సమావేశం



**- నియోజకవర్గ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి**
**- తన్నీరు హరీశ్ రావు**

**సిద్దిపేట, మార్చి 27**

సిద్దిపేట లో ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం ఈ నెల 29వ మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిపేట లోని కొండమల్లయ్య గార్డెన్ లో మూడు వేల మంది తో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మండల, పట్టణ నాయకత్వం సమన్వయం తో పని చేసి పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశం కు తరలివచ్చేలా చూడాలన్నారు మహిళా విద్యార్థి, యువత ఇతర గ్రామ స్థాయి అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సేవ కోసమే
# రాజకీయాల్లోకి వచ్చా

**- మెదక్ లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం**
**- కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**
**- తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష**
**- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి**
**- సిద్దిపేట లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశం**
**- వెంకట్రామిరెడ్డి కి పలు సంఘాల మద్దతు**





**సిద్దిపేట, మార్చి 27**

ప్రజలకు సేవ చేయడం కోసమే కలెక్టర్ పదవి వదిలి రాజకీయాల్లోకి వచ్చినట్టు మెదక్ బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మెదక్ లో బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలన్నారు. సిద్దిపేటలో మొన్న వచ్చిన మెజార్టీ కన్నా మరింత ఎక్కువ మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో సుశిక్షితులైన, ఖరుదు గట్టిన, నిస్వార్థమైన బీఆర్ఎస్ కార్యకర్తలు ఉండటం తన అదృష్టమన్నారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా మెదక్ పార్లమెంటు పరిధిలో గులాబీ హవా కొనసాగుతుందన్నారు. తెలంగాణ కు బీఆర్ఎస్, కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అని అన్నారు. ఆస్తులు, అంతస్థుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, కలెక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి స్థాయిలో ప్రజాసేవ చేయడానికి వచ్చానని తెలిపారు.
ఒకప్పుడు కరువు, కాటకాలకు చిరునామాగా ఉన్న సిద్దిపేట ప్రాంతాన్ని కల్పతరువు గా తీర్చిదిద్దడంలో తన పాత్ర కూడా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో దీక్షాదక్షత కలిగిన కేసీఆర్, హరీశ్ రావు పర్యవేక్షణలో పని చేయడం వల్లనే ఒక అధికారిగా ప్రజల మన్ననలు పొందగలిగానని అన్నారు.





**ముక్త కంఠం తో సంఘీభావం పలికిన సంఘాల ప్రతినిధులు...**

సిద్దిపేట కలెక్టర్ గా మీ ఉద్యోగ నిర్వహణ లో ఒక ఉద్యోగిగా కాదు సామజిక బాధ్యత గా మీరు ప్రజలకు సేవలిందించి సిద్దిపేట జిల్లా లో అభివృద్ధి కి గొప్ప మార్పు తెచ్చారుని సిద్దిపేట పలు సంఘాల ప్రతినిధులు అన్నారు.
సిద్దిపేట ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్స్, ముస్లిం పెద్దలు, అడ్వకెట్స్ అసోసియేషన్, సిద్దిపేట జిల్లా పద్మశాలి సమాజం,
సిద్దిపేట డాక్టర్స్ ఐఎంఏ వారు కలసి తాము మాజీ కలెక్టర్ వెంకట్రామా రెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ముక్తకంఠం తో నినదించారు.


## " డబుల్ " బెడ్ రూం ఇంట్లో చోరీ
### -నగదు, వెండి అపహరణ

**దుబ్బాక, మార్చ్ 27,**
పట్టణంలోని డబుల్ సముదాయంలో తోట్ల రేణుక అనే గృహిణి, తన భర్త, కూతురుతో కలిసి వారికి వచ్చిన డబుల్ ఇంటిలో నివాసం ఉంటున్న ఇంట్లో గుర్తుతెలియని దొంగలు వెండితోపాటు, నగదును అపహరించిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో ఉంటున్న తోట్ల రేణుక అనే మహిళ రోజువారి నిమిత్తం పని మంగళవారం కుటుంబ సభ్యులు అందరూ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి, రాత్రి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపు తాళం పగలగొట్టి ఉండడంతో, లోనికి వెళ్లి చూడగా బీరువా పక్కనే ఉన్న సంచిలో ఉన్న అరతులం బంగారం, 20 తులాల వెండి, 38 వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్టు గుర్తించింది. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఆధారాలను సేకరించి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## హరీశ్ రావు ను బద్నాం చేస్తే
# ఊరుకునేది లేదు

**- నరేశ్ పీఏ కాదు.. ఆపరేటర్**
**- నరేశ్ పై నార్సింగి పీఎస్ లో ఫిర్యాదు**
**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్ మాల్ వార్తను ఖండించిన హరీశ్ రావు క్యాంపు కార్యాలయం**


Telangana State Police Department
Reception Centre Acknowledgement
Police Station : Narsingi (CYB) District : Cyberabad
Acknowledgment Number : CYB/NRSG_CYB/171223/05443
Date & Time of Submission : 17/12/2023 11:46:57
Applicant Name : remella pushyamitra Service Name : Petition
Applicant Contact No : 9160368832 Sub Service : Crime Related Petitions
Issue Authority
RO
Contact the Below Officers for any Assistance

| | | Office Number | Mobile Number |
|---|---|---|---|
| SHO | : | 9491039034 | |
| ACP | : | null | |

**సిద్దిపేట, మార్చి 27**

సీఎంఆర్ఎఫ్ చెక్కులను హరీశ్ రావు పీఏ కాజేశారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ వార్తలపై హరీష్ రావు కార్యాలయం తాజాగా స్పందించింది. హరీశ్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేశారనేది అవాస్తవమని, ఆ వార్తని ఖండించింది. నరేశ్ అనే వ్యక్తి హరీష్ పీఏ కాదని, ఆయన ఆ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేశారని పేర్కొంది. హరీశ్ రావు ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా ఉన్న సమయంలో ఆయన తాత్కాలిక ఉద్యోగిగా పని చేశారు. ఆరోగ్య మంత్రి పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వ ఆదేశాలు లేఖ నెం. 2,290 గతేడాది డిసెంబర్ 5 ఆదేశాల ప్రకారం ఆ మరుసటి రోజు నుండి కార్యాలయం మూసివేసి, సిబ్బందిని తొలగించడం జరిగింది.

ఆ రోజు నుండి నరేశ్ కు హరీశ్ రావు కార్యాలయంతో సంబంధం లేదు. కాగా ఆఫీసు మూసివేసే సమయంలో ఆయన కొన్ని చెక్కులు కాజేసినట్లు తమ దృష్టికి వచ్చింది, దానిపై నార్సింగి పోలీస్ స్టేషన్లో గతేడాది డిసెంబర్ 17న ఫిర్యాదు చేశామని పేర్కొంది. వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచురించడం సరికాదని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులే కాకుండా ఎన్నో రకాలుగా తమ కార్యాలయం సేవలందించిన విషయాన్ని మరువద్దని కోరారు. వాస్తవాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలని హరీశ్ రావు కార్యాలయం కోరింది.

## నాంచారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో
# ఘనంగా వీడ్కోలు సమావేశం




**– ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**



**సిద్దిపేట, మార్చి 27**

సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడో తరగతి విద్యార్థులకు ఆరో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు రవి, మల్లికార్జున రెడ్డి, దేవరాజు, స్రవంతి, సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి
# సేవలు మరువలేనివి

**- డీఎంహెచ్ఓ డా. పుట్ల శ్రీనివాస్**
**- శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి పరామర్శ**
**- డీఎంహెచ్ఓ కార్యాలయంలో సంతాప సభ, రెండు నిమిషాల పాటు మౌనం**



**సిద్దిపేట, మార్చి 27**

సీహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివని డీఎంహెచ్ఓ డా. పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొండపాక మండలంలోని మర్పడగ గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను డీఎంహెచ్ఓ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం డీఎంహెచ్ఓ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి సంతాప సభ ఏర్పాటు చేశారు. ఆయన చేసిన సేవలు స్మరించుకుని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. వినోద్ బాబ్జి, డా. విజయరాణి, డా. రజిని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, నవీన్, రాజ్ కుమార్, హెచ్ఈవో గాలి రమేశ్, హెల్త్ అసిస్టెంట్స్, ఫైలేరియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లైబ్రరీలో చదువుకుంటూ.... నాలుగు ఉద్యోగాలకు ఎంపిక

**- హరీశ్ రావు దత్తత గ్రామ యువకుడు నరేశ్ ప్రతిభ**
**- నరేశ్ కి అభినందనల వెల్లువ**





**సిద్దిపేట, మార్చి 27**

ఈ రోజుల్లో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటేనే రోజూ గంటల తరబడి కష్టపడి చదవాలి. అలాంటిది ఏకంగా నాలుగు కొలువులు సాధించడం అంటే.. అతను ఎంతలా శ్రమించారో ఊహించు కోవచ్చు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం హరీశ్ రావు దత్తత గ్రామమైన ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి అంజవ్వ – సత్తయ్య ల కుమారుడు నరేశ్ ఒకటి కాదు... రెండు కాదు ఏకంగా ఏకకాలంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై ఔరా అనిపిస్తున్నారు. తల్లిదండ్రులు వ్యవసాయ పని చేస్తూ కొడుకును చదివించారు. తల్లిదండ్రుల శ్రమను వృథా చేయకుండా ఇంజనీరింగ్ పూర్తి చేసిన నరేశ్ ప్రభుత్వ ఉద్యోగానికి జిల్లా గ్రంధాలయంలో ప్రిపేర్ అయ్యారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 124 వ ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించారు. అదే విధంగా ఇటీవల విడుదలైన అసిస్టెంట్ ఇంజినీర్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీర్ (టీపీబీఓ), గ్రూప్ 4 ఫలితాల్లోనూ మెరిట్ సాధించారు. నాలుగు ఉద్యోగాలు సాధించిన నరేశ్ కు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

### లైబ్రరీ లో చదువుకున్న... నరేశ్, ఇబ్రహీంపూర్

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా కల. అందుకోసం ఇంజనీరింగ్ పూర్తి చేశాక. పక్క ప్రణాళికతో ప్రభుత్వ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యాను. రోజు జిల్లా లైబ్రరీ కి వచ్చి చదువుకున్నాను. నేను కొనుక్కున్న పుస్తకాలతో పాటు లైబ్రరీ పుస్తకాలు చదివాను. ఇక్కడ డిజిటల్ లైబ్రరీ లో క్లాసులు విన్నాను. ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో నాలుగు ఉద్యోగాలు సాధించాను. నేను ఉద్యోగం సాధించడానికి సహకరించిన నా తల్లిదండ్రులు, మిత్రులు, లైబ్రరీ సిబ్బంది, మరీ ముఖ్యంగా జిల్లా లైబ్రరీ ఏర్పాటు చేసిన హరీశ్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు.

## రేపు దుబ్బాక బిఆర్ఎస్
# నియోజకవర్గ స్థాయి సమావేశం

**– విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**



**దుబ్బాక, మార్చ్ 27,**

ఈనెల 29 శుక్రవారం రోజున బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశం కలదు అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో 29 నాడు ఉదయం 11:00 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే హరీష్ రావు జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, పార్టీ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తీక గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి దుబ్బాక మండలంలోని ఎంపీపీ ,జడ్పీటీసీ అన్ని గ్రామాల ఎంపీటీసీ లు ,సోసైటి చైర్మన్ లు మార్కెట్ కమిటీ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎండోమెంట్ చైర్మన్ డైరెక్టర్స్, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్స్, 100 ఓట్లకు ఒక్క ఇన్చార్జులు, అనుబంధ సంస్థలు గల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్చార్జులు , మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచు లు, మాజీ ఎంపిటిసిలు , గతంలో వివిధ హోదాలో పనిచేసిన నాయకులు, యువజన నాయకులు ,ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ యొక్క కార్యక్రమం అనంతరం భోజన సౌకర్యం కూడా కలదు.

## కొండపాక మండలానికి సాగునీరు విడుదల చేయాలి

**– డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి**

**కొండపాక ,మార్చి 27**

కొండపాక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మండలం తపస్పల్లి డ్యాం లో నుండి కొండపాక కు వచ్చే నీటిని కాలువలో మట్టి పోసి రాకుండా చేయడం చాలా దురదృష్టకరమని గత మా బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అడ్డు లేకుండా రైతులకు నష్టం జరగకుండా చూసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. తపస్పల్లి నుండి కొండపాక మండలానికి నీరు వస్తే 11 వేల ఎకరాలకు నీరు అందుతుంది రైతులు పంట ఎండిపోకుండా ఎవరు నష్టపోకుండా ఉండేది కానీ కాలువలో కొందరి నాయకుల స్వార్థం కోసం కొండపాక మండలానికి నీరు రాకుండా చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని నిరాహార దీక్ష చేయడానికి రెండు రోజుల ముందు 100 రైతుల మందిరం కలిసి వెళ్దామని బయల్దేరాము ఏసీపీ డి ఈ ఆంజనేయులు సిఐ తొగుట కుకునూరుపల్లి ఎస్సై ఉన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించుకున్నాము. ఇట్టి సమస్యను త్వరగా పరిష్కరించకుంటే ఉమ్మడి రెండు మండలాల వెయ్యి మంది రైతులతో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలవాలి కానీ నాయకుల వైఫల్యం వలన పంటలు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక నాయకుల పైన ఉండాలి తప్ప రాజకీయాలు చేయొద్దని అన్నారు. ఇట్టి సమావేశంలో కో-ఆపరేటివ్ డైరెక్టర్లు బూరుగుల సురేందర్రావు , అమరేందర్, సెల్ బాల నర్సయ్య,మిగతా డైరెక్టర్లు పాల్గొన్నారు.



# ఆగని ఎర్ర సంక్షోభం ఎర్ర సముద్రంలో సంక్షోభం కొనసాగుతున్నది

**న్యూఢిల్లీ :** ఎర్ర సముద్రంలో సంక్షోభం కొనసాగుతున్నది. నౌకలపై దాడులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పరిస్థితుల్ని చూస్తే ఇప్పుడప్పుడే ఆగేలా కనిపించడం లేదు. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ సముద్ర జలాలపై వాణిజ్యం తీవ్రంగానే ప్రభావితం కావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) తాజా నివేదిక ప్రకారం ఎర్ర సముద్రంలో నెలకొన్న ఇబ్బందికర పరిణామాలతో షిప్పింగ్ ఖర్చులు 40-60 శాతం పెరుగుతున్నాయి. సరకు రవాణా ఆలస్యం.. బీమా ప్రీమియం వ్యయాన్ని 15-20 శాతం పెంచుతున్నది. ఫలితంగా ఆయా సంస్థల లాభాలను తగ్గిస్తుండగా, ఎగుమతులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్ 19న యెమన్ తీర సమీపంలో సరకు రవాణా నౌకలపై హౌతీలు దాడులు చేయడంతో ఈ సంక్షోభం మొదలైన విషయం తెలిసిందే. ఈ ఖండాలపై దెబ్బఎర్ర సముద్ర పరిణామాలు ఆసియా, ఆఫ్రికా, యూరప్ దేశాల్లోని పరిశ్రమలకు మింగుడుపడకుండా ఉన్నాయి. ముఖ్యంగా భారత వాణిజ్యంపై తీవ్ర ప్రభావమే పడుతున్నదని జీటీఆర్ఐ చెప్తున్నది. మిడిల్ఈస్ట్, ఆఫ్రికా, యూరప్ దేశాలతో భారత వ్యాపార సంబంధాలు ఇబ్బందుల్లో పడుతున్నాయని పేర్కొన్నది. ముడిచమురు, ఎల్ఎన్జీ దిగుమతులకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపైనే భారత్ ఎక్కువగా ఆధారపడుతున్నది. ఇక గత ఆర్థిక సంవత్సరం (2022-23) 105 బిలియన్ డాలర్ల విలువైన ముడిచమురు దిగుమతులు (మొత్తం భారతీయవార్షిక ముడిచమురు దిగుమతుల్లో దాదాపు 65 శాతం) ఇరా క్, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి సూయెజ్ జలసంధి ద్వారానే భారత్‌కు వచ్చాయి. అలాగే ఆయా దేశాలకు ఈ జలసంధుల గుండానే సరకు రవాణా భారత్ నుంచి జరుగుతున్నది. యూరప్, ఉత్తర అమెరికాతో వ్యాపార వాణిజ్యంలో సుమారు 50 శాతం దిగుమతులు, 60 శాతం ఎగుమతులు (113 బిలియన్ డాలర్ల విలువైనవి) ఈ మార్గం ద్వారానే జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి ఇబ్బందులు భారత్‌కు ఆర్థికంగా, భద్రతాపరంగా కూడా కొత్త చిక్కుల్నే తెచ్చిపెడుతున్నాయని జీటీఆర్ఐ విశ్లేషిస్తున్నది. సరకు రవాణాపై ప్రభావంరెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చన్న అంచనాలున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈసారి 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి. అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనుకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటికే భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తు చేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది. భారత్‌కు నష్టమేమిటి? హౌతీ తిరుగుబాటుదారుల దుశ్చర్యతో హిందూ మహాసముద్రంలో భాగమైన అరేబియా సముద్రం ద్వారా భారత్ నుంచి ఐరోపా, అమెరికా ఈస్ట్ కోస్ట్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు జరిగే వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. మెడిటరేనియన్ సముద్ర తీరంలోని ఆయా దేశాలకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధి ద్వారా ఎర్ర సముద్రం మీదుగా సూయెజ్ జలసంధి నుంచే భారతీయ ఎగుమతులు చేరుతున్నాయి. అలాంటిది బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు జరుగుతుండటంతో ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో ఈ రూట్‌కు ప్రత్యామ్నాయం.. కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ తిరిగి వెళ్లడమే. ఇలా వెళ్తే 6వేల కిలోమీటర్ల దూరం పెరుగుతుంది. అదనంగా 10 రోజులు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకు మరో 10 లక్షల డాలర్లదాకా ఇంధన ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో బీమా వ్యయం కూడా భారంగానే తయారవుతుంది. ఇక ఇదే మార్గం గుండా భారత్‌కు ముడి చమురు దిగుమతులూ జరుగుతున్నాయి. దీంతో ఇప్పటికే విజృంభించిన ద్రవ్యోల్బణం దేశంలో ఇంకా పెరుగుతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అసలేం జరుగుతోంది? గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ తిరుగుబాటుదారులు విరుచుకుపడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతున్నది. ఆసియా, ఐరోపా దేశాల మధ్య వర్తక, వాణిజ్యానికి వీలుగా హిందూ మహాసముద్రం, మెడిటరేనియన్ సముద్రం నడుమ ఉండే దారే ఈ ఎర్ర సముద్రం. దీనికి ఒక చివరన సూయెజ్ జలసంధి ఉంటే.. మరో చివరన బాబ్ ఎల్-మండేబ్ జలసంధి. 30 కిలోమీటర్ల వెడల్పుండే ఈ బాబ్ ఎల్-మండేబ్ జలసంధిలోనే నిరుడు నవంబర్‌లో కనీవినీ ఎరుగని రీతిలో హెలీక్యాప్టర్ నుంచి ఓ నౌకను హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా మార్స్, హపాగ్-లాయిడ్ వంటి అగ్రశ్రేణి షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేశాయి. మరికొన్ని సంస్థలు తమ కంటైనర్ల ధరల్ని బాగా పెంచి నడిపించే ధైర్యం చేస్తున్నాయి. ఈ పరిణామం యావత్తు ఆసియా-ఐరోపా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తున్నదిప్పుడు. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్గం గుండా జరిగే ఎగుమతి-దిగుమతుల వాటా 12 శాతంగా ఉన్నది. నిజానికి మొదట్లో ఇజ్రాయెల్ నౌకలనే హౌతీ రెబల్స్ లక్ష్యంగా చేసుకున్నారు. కానీ ఆ తర్వాత అన్ని నౌకలపైనా క్షిపణులతో దాడులకు తెగబడుతున్నారు. ఎర్ర సముద్రంలో ఏర్పడ్డ పరిస్థితులు ఆయా ఉత్పత్తుల కొరతకు దారితీస్తున్నాయి. దీంతో కంపెనీల లాభాలు పడిపోతున్నాయి. టెక్స్‌టైల్, తోలు పరిశ్రమలకూ సంక్షోభం సెగ తగులుతున్నది. భారతీయ దిగుమతులపైనేగాక, ఎగుమతులపైనా ప్రభావం పడుతున్నది. అయితే ఆటో రంగ సంస్థలు వివిధ రకాల రవాణా మార్గాలను ఎంచుకొంటూ కొంతమేర సమస్యల్ని అధిగమిస్తున్నాయి. -అజయ్ శ్రీవాత్సవ్, జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు




# ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశం..

## మంత్రిత్వశాఖకు అధిర్ రంజన్ చౌదరి లేఖ..!

**న్యూఢిల్లీ :** త్వరలో ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కొత్త కమిషనర్లు నియామకమయ్యే అవకాశం ఉన్నది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ సమావేశం జరుగనున్నది. కమిషనర్ల నియామకం తర్వాత సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికలకు నోటిఫికేషన్ మరో ఐదారు రోజులు పడుతుందని పేర్కొన్నాయి. సెలక్షన్ కమిటీ సమావేశానికి ముందు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదర్ న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల బయోడేటాతో వివరాలను పంపాలని మంత్రిత్వ శాఖను కోరారు. ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల సమాచారాన్ని శాసనసభ శాఖ కార్యదర్శి రాజీవ్ మణికి రాసిన లేఖలో కాంగ్రెస్ నేత కోరారు. ఈసీల నియామకానికి సీవీసీ, సమాచార కమిషనర్లతో సహా ఇతర ఉన్నతాధికారుల నియామకానికి సంబంధించి విధానాన్ని అనుసరించాలని న్యాయమంత్రిత్వ శాఖ అధికారులను సూచించారు. సీఐసీ, సీవీసీ ఎంపికకు ప్రధాని నేతృత్వంలోని కమిటీలో ప్రతిపక్ష నేత సైతం సభ్యుడిగా ఉంటారు. ఈ నెల 14న మధ్యాహ్నం 12 గంటలకు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు హైపవర్ ప్యానెల్ సమావేశం జరుగుతుందని సమాచారం.

కమిటీ ఏకాభిప్రాయం లేదంటే మెజారిటీ ఆధారంగా ఇద్దరి పేర్లను కమిషనర్లుగా నిర్ణయించి రాష్ట్రపతికి సిఫారసు చేయనున్నారు. అనంతరం నియామకానికి సంబంధించి నోటిఫికేషన్‌ను రాష్ట్రపతి అధికారికంగా విడుదల చేస్తారు. మొన్నటి వరకు ఎన్నికల కమిషనర్లుగా అనుప్ చంద్రపాండే, అరుణ్ గోయల్ కొనసాగారు. ఫిబ్రవరి 14 నాటికి 65 సంవత్సరాలు పూర్తికావడంతో అనుప్ చంద్రపాండే పదవీ విరమణ చేశారు. అరుణ్ గోయల్ ఇటీవల ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్‌లో ప్రస్తుతం సీఈసీ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు.



# ఎలక్టోరల్ బాండ్ల కేసుపై అన్ని వివరాలు గడువులోగా వెల్లడిస్తాం

## : రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్ల కేసుపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు సుప్రీంకోర్టు గడువులోగా వెల్లడిస్తామని తెలిపారు. ఈ మేరకు మీడియాతో ఆయన అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. జమ్ముకశ్మీర్‌తో సహా దేశ వ్యాప్తంగా ఉన్న ఓటర్లు 'ప్రజాస్వామ్య పండుగ'లో ఉత్సాహంగా పాల్గోవాలని అభ్యర్థిస్తున్నట్లు సీఈసీ అన్నారు. కాగా, '2024 ఫిబ్రవరి 15, మార్చి 11 నాటి ఆర్డర్లలో (2017 .880 విషయంలో) ఎస్‌బీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా, మార్చి 12న ఎలక్టోరల్ బాండ్ల డేటాను ఎన్నికల సంఘానికి ఎస్‌బీఐ అందించింది' అని ఎన్నికల సంఘం మంగళవారం పోస్ట్ చేసింది. మరోవైపు 2019 నుంచి 2024 వరకు సుమారు 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఇందులో ఇప్పటికే 22,030 బాండ్లను రిడీమ్ చేసినట్లు వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘానికి బాండ్ల డేటాను సమర్పించినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ సమాచారాన్ని పెన్‌డ్రైవ్‌లో ఈసీకి అందించినట్లు చెప్పింది. రెండు పీడీఎఫ్ ఫైళ్ల రూపంలో పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే మార్చి 15 సాయంత్రం 5 గంటలలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.



# నిజ్జర్ హత్య కేసులో ఆధారాలు ఏవీ..?

## కెనడాను ప్రశ్నించిన ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశం

**హైదరాబాద్ :** తొమ్మిది నెలల క్రితం కెనడాలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య ఘటన భారత్ కెనడా మధ్య దౌత్యపరమైన విభేదాలకు దారి తీసింది. నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ స్వయానా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన ఆధా రాలు తమ వద్ద ఉన్నాయంటూ నమ్మించారు. ఈ నిఘా సమాచారాన్ని 'ఫైవ్ ఐస్' భాగస్వామ్య దేశాలతో పంచుకున్నట్లు తెలిపింది. అయితే ట్రూడో ఆరోపణలను ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశం న్యూజిలాండ్ తాజాగా కొట్టిపారేసింది. 'ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్' భాగమైనప్పటికీ ట్రూడో ప్రభుత్వం ఎటువంటి సాక్ష్యాలను పంచుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కెనడా ఆరోపణలపై అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో నిఘా సమాచార మార్పిడి కోసం 'ఫైవ్ ఐస్' కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కూటమిలో న్యూజిలాండ్, కెనడాతోపాటు అమెరికా, యూకే, ఆస్ట్రేలియా సభ్యదేశాలుగా ఉన్నాయి. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ఉప ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన మాట్లాడారు.



### రామగుండం బీ థర్మల్‌లో నిలిచిన విద్యుదుత్పత్తి

**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 62.5మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం బీ థర్మల్ కేంద్రంలో విద్యుదుత్పత్తికి మళ్లీ అంతరాయంకలిగింది. మంగళ వారం సాయంత్రం బాయిలర్ ట్యూబ్ లికేజీగా



గుర్తించిన ఇంజినీర్లు వెంటనే యూనిట్‌లో విద్యుత్‌ను నిలిపివేసి యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేపట్టారు. గురువారం సాయంత్రం వరకు ఉత్పత్తి దశలోకి వచ్చేలా పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యుత్ కేంద్రం తన 50 ఏళ్ల జీవితకాలం పూర్తి చేసుకోగా, తరుచూ యూనిట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతూ, విద్యు దుత్పత్తికి బ్రేక్ పడుతున్నది. ఇటీవల ప్లాంటులో జరిగిన చిన్న ఫైర్ యాక్సిడెంట్‌తో సాంకేతిక సమస్యలు మరింత పెరిగి, గత నెల రోజుల వ్యవధిలోనే మూడు సార్లు విద్యుదుత్పత్తికి ఆటంకం జరిగింది.

### భక్తితో చోరి.. దేవుడ్ని ప్రార్థించి విగ్రహం దొంగిలించిన వ్యక్తి



**లక్నో:** ఒక వ్యక్తి చాలా భక్తితో దొంగతనానికి పాల్పడ్డాడు. గుడిలోని దేవుడికి ప్రార్థించి అక్కడి విగ్రహాన్ని చోరీ చేశాడు. ఆలయంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సం ఘటన జరిగింది. ఈ నెల 12న అబ్దు ల్లా పూర్ ప్రాంతంలోని శివాలయంలోకి ఒక వ్య క్తి ప్రవేశించాడు. తొలుత చాలా భక్తిభావాన్ని ప్రదర్శించాడు. అక్కడున్న దేవుళ్లకు దండం పెట్టి ప్రార్థించాడు. అంతలో బయటకు వెళ్లి ఎవరైనా వస్తున్నారేమోనని చూశాడు. తిరిగి గుడిలోకి వచ్చాడు. దేవుడి విగ్రహాన్ని ప్లాస్టిక్ కవర్‌లో ఉంచి అక్కడి నుంచి జారు కున్నాడు. కాగా, ఆ గుడిలోని సీసీటీవీలో రి కార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైర ల్ అయ్యింది. దీంతో పోలీసులు ఈ సంఘటనపై స్పందించారు. ఆ శివాలయంలో రాగితో చేసిన శివలింగంపై ఉన్న నాగదేవత విగ్రహాన్ని దొంగ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆ వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

### రూ.8400కోట్లతో ఢిల్లీలో మెట్రో విస్తరణ.. కేంద్ర కేబినెట్ ఆమోదం..

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా రెండు కారి డార్లలో మెట్రో నిర్మాణానికి కేంద్ర కేబి నెట్ ఆమోదముద్ర వేసింది. ఇందుకు రూ.8 400కోట్లు ఖర్చవనున్నది. కేబినెట్ నిర్ణ యాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వివరించారు. తొలి కారిడార్ లజ్‌పత్‌నగర్ నుంచి సాకేత్



జీ బ్లాక్ మధ్య.. 8.4 కిలోమీటర్లు ఉంటుందన్నారు. రెండో కారిడార్ ఇంద్రలోక్ నుంచి ఇంద్రప్రస్థ మధ్య 12.4 కిలోమీటర్లు ఉంటుం దన్నా రు. రెండు కారిడార్లలో 2029 మార్చి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. లజ్ పత్ నగర్-సాకేత్ మధ్య నిర్మించనున్న మెట్రో బ్లాక్ సిల్వర్, మెజెంటా, పింక్, వైలె ట్ లైన్లను కలుపుతుందని కేంద్ర మంత్రి తెలి పారు. ఈ మార్గంలో ఎనిమిది స్టేషన్లు ఉం టా యన్నారు. ఇంద్రలోక్-ఇంద్రప్రస్థ మధ్య నిర్మించనున్న 12.377 కిలోమీటర్ల కారి డార్ గ్రీన్‌లైన్ పొడి గించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ వివరి ంచారు. ఇక్కడి ఎరుపు, పసు పు, ఎయి ర్‌పోర్ట్ లైన్, మెజెంటా, వైలెట్, బ్లూలైన్‌లోకి మారే అవకాశం ఉంటుందని వివరించారు.

### జగిత్యాల జిల్లాలో రహదారిపై మద్యం వ్యాన్ బోల్తా



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లాలో రహ దారిపై మద్యం వ్యాన్ బోల్తా పడటంతో సుమా రు 50 లక్షల ఆస్తి నష్టం జరిగింది. వివ రాల్లోకి వెళ్తే..మద్యం లోడ్‌తో జగి త్యాల-కరీంనగర్ రహదారిపై చేసుకుంది.

## ఓటీటీలోకి రాబోతున్న వాజ్‌పేయి బయోపిక్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ సీనియర్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మై అటల్ హూ'. భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమారాగా జనవరి 19న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. ఇక థియేటర్ ప్రేక్షకులను అల రించిన ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది.ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో మార్చి 14వ తేదీ నుంచి ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని జీ5 ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమాకు రవి జాదవ్ దర్శకత్వం వహించగా.. వినోద్ భానుశాలి, సందీప్ సంయుక్తంగా నిర్మించారు.

## 'బుట్టబోమ్మ' పాటకు డ్యాన్స్ చేసిన హాలీవుడ్ సింగర్ ఎడ్ షీరన్



2020లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా బుట్టబోమ్మ, రాములో రాములా పాటలకైతే లాక్‌డౌన్‌లో జనాలు రీల్స్ చేసి వదిలారు. ఇక బుట్టబోమ్మ పాటకు ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా స్టెప్పులేసిన విషయం తెలిసిందే. ఈ వీడియోపై అల్లు అర్జున్ కూడా స్పందించాడు.అయితే తాజాగా బుట్టబోమ్మ పాటకు హాలీవుడ్ ఫేమస్ సింగర్ 'ఎడ్ షీరన్' డ్యాన్స్ చేశాడు. ఈ పాట పాడిన బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్, 'ఎడ్ షీరన్' ఒక పార్టీలో కలువగా.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్, తన గామి చిత్రయూనిట్‌తో దర్శించుకున్నారు. బుధవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చాందిని చౌదరి ఇతర యూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గామి చిత్రయూనిట్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం గామి. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. విద్యాధర్ కాగిత ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించగా.

## వివాహ బంధంలోకి అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ హీరోయిన్



బాలీవుడ్ నటి మీరా చోప్రా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా మంగళవారం ఏడడుగులు వేసింది. రాజస్థాన్‌లోని ఓ రిసార్ట్‌లో వీరి పెళ్లి జరుగగా మీరా చోప్రా తన వివాహ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇక ఇరు కుటుంబాల సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి వేడుక గ్రాండ్?గా జరిగింది. ప్రియాంక చోప్రా, పరిణితి చోప్రా.. మీరాకు కజిన్లు. చోప్రా కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. అయితే ఈ పెళ్లికి ప్రియాంక చోప్రా రాలేదు.పవన్ కళ్యాణ్ 'బంగారం' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది మీరా చోప్రా. ఆ తర్వాత 'వానస, మారో', 'గ్రీకు వీరుడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఇక చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న మీరా ప్రస్తుతం సఫేద్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సినీ పరిశ్రమలో 25 ఏళ్లు పూర్తి .. ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్న దేవిశ్రీప్రసాద్



టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన సంగీతంతో తెలుగు కుర్రకారును ఒక ఊపు ఊపాడు. దేవి సినిమాతో మొదలైన ఇతడి ప్రయాణం నీ కోసం, ఆనందం, ఖడ్గం, బొమ్మరిల్లు, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, మన్మథుడు, ఆర్య , పుష్ప, వాల్తేరు వీరయ్య లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలతో ముందుకుసాగుతుంది.అయితే సంగీత దర్శ కుడిగా ఎంట్రీ ఇచ్చి మంగళవారంతో 25 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా తనకు సంగీత గురువైనా మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ విషయాన్ని దేవిశ్రీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం దేవిశ్రీ పుష్ప 2 సినిమాతో పాటు తమిళంలో రత్తం సినిమా చేస్తున్నాడు.

## విక్రమ్ తనయుడితో రొమాన్స్ చేయనున్న అనుపమ



మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే రీసెంట్‌గా ఈగల్ సినిమాలో మెరిసిన ఈ భామ టిల్లు 2తో సందడి చేయనుంది. అయితే అనుపమ తాజాగా ఒక తమిళ సినిమా ఓకే చేసింది. గతేడాది మామన్నన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్‌తో తన నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయబోతుంది. ఇక ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్నాడు.స్పోర్ట్స్ డ్రామాలో ఈ సినిమా రాబోతుండగా.. అప్లాస్ ఎంటర్టైన్మెంట్స్, నీలం స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలో మొదటిసారి అనుపమ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. మరి ఈ సినిమాని కేవలం తమిళ్ లోనే రిలీజ్ చేస్తారా? లేక తెలుగులో కూడా రిలీజ్ చేస్తారా చూడాలి.

## సాంకేతిక సంచలనం వార్ 2



సాంకేతికత ఏ స్థాయికి చేరిందంటే.. హీరోలు లేకుండానే హీరోలకు సంబంధించిన సీన్స్ తీస్తున్నారు. ఒకట్రెండు సీన్స్ కాదు.. ఏకంగా షెడ్యూల్సే చేస్తున్నారు. ప్రస్తు తం యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న సినిమా 'వార్-2'. ఇందులో హృతిక్‌రోషన్, ఎన్టీయార్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే హృతిక్ షూటింగ్‌లో అడుగుపెట్టారు. షూటింగ్ మొత్తం స్టూడియోలోనే గ్రీన్‌మ్యాట్‌లో తీస్తున్నారు దర్శకుడు అయాన్ ముఖర్జీ.



## 21 రోజుల షూటింగ్ ఫుటేజ్ పోయింది.. 'లాల్ సలాం' డిజాస్టర్‌పై ఐశ్వర్యా రజినీకాంత్




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం లాల్‌సలామ్ . ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 9న భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా ఫెయిల్యూర్‌కు కారణం రజినీకాంతే అని ఐశ్వర్య రజినీకాంత్ అని ప్రకటించిన విషయం తెలిసిందే. రజనీకాంత్ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రజెంటేషన్‌కు సంబంధించి స్క్రిప్ట్‌లో కొన్ని మార్పుచేర్పులు చేసి.. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేశాం. ఈ మార్పులు సినిమా పరాజయానికి కారణమయ్యాయి. అని ఐశ్వర్య తెలిపింది. అయితే తాజాగా ఈ మూవీ పరాజయానికి సంబంధించి మరో విషయాన్ని పంచుకుంది.ఈ మూవీ ఫస్ట్ ఆఫ్‌కు సంబంధించి 21 రోజుల ఫుటేజ్ కోల్పోయినట్లు ఐశ్వర్య తాజాగా వెల్లడించింది. క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలను 20 కెమెరాలతో నిజమైన మ్యాచ్‌లా షూట్ చేశాం. మా దురదృష్టం కొద్ది అది పోగొట్టుకున్నాం. మాకు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటికి విష్ణు విశాల్, నాన్న (రజనీకాంత్) సహా మరికొంతమంది నటులు వేరే సినిమాల కోసం గెటప్‌లు మార్చుకున్నారు. అందుకే రీ షూట్ చేయలేకపోయాం. చివరికి మిగిలి ఉన్న దానితో సినిమాను ఎడిట్ చేశాం' ఈ ప్రభావం సినిమాపై గట్టిగా పడిందంటూ ఐశ్వర్య చెప్పుకోచ్చింది.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న రజనీకాంత్ కుమార్తెలు



**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామిని రజనీకాంత్ కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వీరు స్వామివారి సేవలో పాల్గొని గర్భాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారికి రంగ నాయ కుల మండపంలో పండి తులు ఆశీర్వచనం చేసి తీర్థప్ర సాదాలను అంద జేశారు అదేవిధంగా టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్, గామి చిత్ర యూనిట్‌తో బుధ వారం ఉద యం దర్శిం చుకున్నారు. తిరు మల చేరుకున్న విశ్వక్ సేన్, నటి చాందిని చౌదరి, ఇతర యూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం గామి. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసు కుపోతుంది.విద్యాధర్ కాగిత ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా తదితరులు ఈ సినిమాలో ప్రధాన పోషించారు.

## ఆ ప్రొడ్యూసర్ ఎవరో చెప్పిన షారన్ స్టోన్



లాస్ ఏంజిల్స్: హాలీవుడ్ తార షారన్ స్టోన్ ఒకప్పుడు ఫేమస్. ఆమె నటించిన బేసిక్ ఇన్‌స్టింక్ ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆ మూవీలో ఉన్న శృంగార సన్నివేశాలు అప్పట్లో పెద్ద ట్రెండ్ సెట్ చేశాయి. అయితే ఓ ప్రొడ్యూసర్ తనను వేధించిన విషయాన్ని ఆమె గతంలో ఓ సారి గుర్తి చేసింది. ఇప్పుడు ఆ ప్రొడ్యూసర్ ఎవరన్న విషయాన్ని ఆమె చెప్పేసింది. ఓ చిత్రంలో తనతో పాటు నటిస్తున్న బిల్లీ బాల్డ్‌విన్‌తో శృంగారంలో పాల్గొనాలని ప్రొడ్యూసర్ రాబర్ట్ ఈవెన్స్ తనను బలవంత పెట్టినట్లు షారన్ గుర్తు చేశారు. స్పాటిఫ్స్ లూయిస్ థిరాక్స్ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్ల డించారు.గాడ్‌ఫాదర్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ ఓసారి తనను ఆఫీసుకు రమ్మనాన్నడని, షూటింగ్ మధ్య లో ఆ ప్రొడ్యూసర్ మాట్లాడుతూ.. బిల్లీ బాల్డ్‌వి న్‌తో చనువుగా ఉంటే, సినీ సన్నివేశాలు మరింత రసవత్తరంగా వస్తాయని చెప్పినట్లు షారన్ పేర్కొన్నది. 1993లో రిలీజైన థ్రిల్లర్ సినిమా షూట్ సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. నటుడు బిల్లీ బాల్డ్‌వన్‌తో శృంగారంలో పాల్గొనాలని, ఎందుకంటే అప్పుడు హీరోతో నటిస్తున్న సమయంలో సీన్‌ను పండించవచ్చు అన్న అభిప్రాయాన్ని ఆ ప్రొడ్యూసర్ వ్యక్తం చేసినట్లు షారన్ తెలిపింది. ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ బాగుండాలంటే, బిల్లీతో శృంగారం చేయాలని ఆ ప్రొడ్యూసర్ ప్రలోబ పెట్టినట్లు ఆమె చెప్పింది.నటి షారన్ స్టోన్ చేసిన ఆరోపణలకు నటుడు బిల్లీ బాల్డ్‌విన్ కౌంటర్ ఇచ్చారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో భారీ పోస్టు చేశారు. షారన్ స్టోన్‌పై తానో పుస్తకాన్ని రాయనున్నట్లు చెప్పాడు. అందులో ఆమె చేసిన పనులన్నీ చెప్పనున్నట్లు ఆ నటుడు పేర్కొన్నాడు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com